www.eenadupratibha.net

# భారత ఆర్థిక వ్యవస్థ

## సమస్యలు – సవాళ్లు

### గ్రామీణాభివృద్ధి పథకాలు - వాటి ఉద్దేశాలు

- ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన - యువతలో నైపుణ్యం పెంపొదించడం
- ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన - ఆర్థిక సమ్మిళితం
- ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన - ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన పంట నష్టానికి బీమా అందించడం
- పన్నెండో ప్రణాళిక ప్రధాన లక్ష్యం - సత్వర, కొనసాగించగలిగే, అధిక సమ్మిళిత వృద్ధి
- పదకొండో ప్రణాళికలో లక్ష్యంగా నిర్దేశించిన ప్రమాణాల సంఖ్య: 27
- పదకొండో ప్రణాళికలో సాధించిన వృద్ధి రేటు సుమారు 7.8%

★ గున్నార్ మిర్డాల్ 'ఏషియన్ డ్రామా' అనే గ్రంథంలో ప్రధానంగా ఆసియాలోని పేదరికం గురించి చర్చించారు.

★ మిర్డాల్ విస్తరణ ప్రభావాల గురించి వివరించారు. ఈయన అభిప్రాయం ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో బ్యాక్‌వాష్ ప్రభావాలు బలంగా ఉంటాయి.

### తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ పథకాలు

★ కళ్యాణ లక్ష్మి పథకం - 2014 అక్టోబరు 2

★ మిషన్ కాకతీయ - 2015 మార్చి 12

★ హరితహారం - 2015 జులై 3

★ ఆసరా పెన్షన్లు - 2014 నవంబరు 8

---

**1.** ఆర్థికాభివృద్ధికి సంబంధించి కిందివాటిలో సరికాని అంశం ఏది?

1) గుణాత్మక మార్పు  2) ఏకముఖమైంది
3) బహుముఖమైంది  4) దీర్ఘకాలికమైంది

**2.** అభివృద్ధిలో భాగంగా వనరులను వేగంగా వినియోగించడం వల్ల ప్రస్తుత తరం జీవన పరిస్థితులు దెబ్బతింటున్నాయి. ఈ పరిస్థితులను నిరోధిస్తూ అభివృద్ధి కొనసాగాలని తెలియజేసే భావన ఏది?

1) ఆర్థికాభివృద్ధి  2) ఆర్థిక వృద్ధి
3) సమ్మిళిత వృద్ధి  4) కొనసాగించగలిగే వృద్ధి

**3.** జాతీయ ఆదాయం పెరిగినప్పుడల్లా నికర ఆర్థిక సంక్షేమం పెరగకపోవచ్చు. నికర ఆర్థిక సంక్షేమం పెరగాలంటే..?

1) ప్రజల విశ్రాంతి సౌకర్యాలు తగ్గించాలి
2) ఆదాయ పంపిణీలోని అసమానతలు పెంచాలి
3) ఆదాయ పంపిణీలోని అసమానతలు, ప్రజల విశ్రాంతి సౌకర్యాలు తగ్గించాలి
4) ఆదాయ పంపిణీలోని అసమానతలు తగ్గించి, ప్రజల విశ్రాంతి సౌకర్యాలు పెంచాలి

**4.** తక్కువ అభివృద్ధి చెందిన దేశాల్లో ఆర్థికాభివృద్ధికి ముఖ్యమైన నిరోధకం ఏది?

1) మానవ వనరుల కొరత  2) తక్కువ స్థాయి సాంకేతిక పరిజ్ఞానం
3) మూలధన కొరత  4) నిరక్షరాస్యత

**5.** సైమన్ కుజ్నెట్స్ అభిప్రాయం ప్రకారం ఆర్థికాభివృద్ధి ప్రక్రియ జరుగుతున్న తొలి దశలో.....

1) సాపేక్ష ఆదాయ అసమానత్వం పెరుగుతుంది  2) సాపేక్ష ఆదాయ అసమానత్వం తగ్గుతుంది
3) ఆదాయ అసమానత్వం స్థిరంగా ఉంటుంది  4) పైవేవీకాదు

www.eenadupratibha.net

**6.** అభివృద్ధికి సంబంధించిన భావనలను జతపరచండి.

I) విస్తరణ ప్రభావాలు — A) జోన్ రాబిన్‌సన్

II) ముందు, వెనుక అనుబంధాలు — B) డబ్ల్యూ.డబ్ల్యూ.రోస్టోవ్

III) వృద్ధి దశలు — C) హర్ష్‌మన్

IV) స్వర్ణయుగం — D) గున్నార్ మిర్డాల్

1) I-C, II-D, III-A, IV-B 2) I-D, II-B, III-C, IV-A

3) I-D, II-C, III-B, IV-A 4) I-A, II-C, III-B, IV-D

**7.** ఏ సిద్ధాంతం ప్రకారం ప్రచ్ఛన్న నిరుద్యోగుల ఉపాంత ఉత్పాదకత శూన్యం?

1) కనీస కృషి సిద్ధాంతం 2) అపరిమిత శ్రామిక సప్లయ్

3) మాల్థస్ సిద్ధాంతం 4) మిగులు విలువ సిద్ధాంతం

**8.** ఆర్థికాభివృద్ధి సూచికలను అవి రూపొందిన కాలం ఆధారంగా, సరైన కాలక్రమంలో అమర్చండి.

A. లింగ సంబంధిత అభివృద్ధి సూచీ B. భౌతిక జీవన ప్రమాణ సూచీ

C. బహుపార్శ్వ పేదరిక సూచీ D. మానవాభివృద్ధి సూచీ

1) B, A, C, D 2) B, D, C, A 3) B, A, D, C 4) B, D, A, C

**9.** కిందివాటిలో అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాలు ఏవి?

A) ఆర్థిక ద్వంద్వత్వం B) జనాభా వృద్ధి

C) వనరుల పరిపూర్ణ వినియోగం D) వ్యవసాయరంగ ప్రాధాన్యం E) అధిక మానవాభివృద్ధి

1) A, B, C, D 2) B, C, D, E 3) A, B, E 4) A, B, D

**10.** జాతీయ మానవాభివృద్ధి నివేదిక - 2011 ప్రకారం మన దేశంలో మానవాభివృద్ధి సూచీలో చివరి నుంచి మొదటి నాలుగు రాష్ట్రాల సరైన క్రమం ఏది?

1) ఛత్తీస్‌గఢ్, ఒడిశా, బిహార్, మధ్యప్రదేశ్ 2) బిహార్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్

3) బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ 4) ఛత్తీస్‌గఢ్, బిహార్, ఒడిశా, మధ్యప్రదేశ్

**11.** కిందివాటిలో ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించే కారకాల్లో ఆర్థిక కారకం కానిది?

1) విదేశీ వాణిజ్యం 2) సహజ వనరులు 3) మానవ వనరులు 4) సాంకేతిక పరిజ్ఞానం

**12.** కిందివాటిలో సరికాని జత ఏది?

1) బిగ్‌పుష్ సిద్ధాంతం - రోజన్‌స్టీన్ రోడాన్ 2) గాజుతెర ఆర్థిక వ్యవస్థ - గౌతమ్ మాథుర్

3) కనీస కృషి సిద్ధాంతం - నెల్సన్ 4) నవకల్పన సిద్ధాంతం - షుంపీటర్

**13.** ఒక దేశ జాతీయ ఆదాయం దేనికి సమానం?

1) ఉత్పత్తి అయిన వినియోగ వస్తువుల విలువ 2) ఉత్పత్తి అయిన మూలధన వస్తువుల విలువ

3) పూర్తిగా తయారైన వస్తువుల విలువ 4) అన్ని ఉత్పత్తి కారకాలకు ఇచ్చిన ఆదాయం

**14.** ఒక దేశ మొత్తం జాతీయోత్పత్తి, మొత్తం దేశీయోత్పత్తుల మధ్య తేడా?

1) నికర విదేశీకారక ఆదాయం 2) నికర పరోక్ష పన్నులు

3) తరుగుదల 4) నికర ఎగుమతులు

www.eenadupratibha.net

**15.** ఇతర విషయాలు స్థిరంగా ఉండి, భారతదేశ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, బ్యాంకింగ్, బీమా సంస్థలు విదేశాల్లో పనిచేయడం వల్ల ఆదాయం పెరిగితే ...?

1) స్థూల దేశీయోత్పత్తి పెరుగుతుంది

2) స్థూల జాతీయోత్పత్తి పెరుగుతుంది

3) స్థూల జాతీయోత్పత్తి, స్థూల దేశీయోత్పత్తి పెరుగుతాయి

4) స్థూల జాతీయోత్పత్తి పెరుగుతుంది, స్థూల దేశీయోత్పత్తి తగ్గుతుంది

**16.** కిందివాటిలో ఏ అంశం వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థను సూచిస్తుంది?

1) పెరుగుతున్న స్థూల జాతీయోత్పత్తి స్థిరమైన ధరల వద్ద

2) పెరుగుతున్న స్థూల జాతీయోత్పత్తి ప్రస్తుత ధరల వద్ద

3) స్థిరమైన స్థూల జాతీయోత్పత్తి స్థిరమైన ధరల వద్ద

4) పైవేవీ కావు

**17.** ఒక దేశంలో ఉత్పత్తి కారకాల దృష్ట్యా నికర జాతీయోత్పత్తి రూ. 10,000 కోట్లు, కార్పొరేట్ పన్నులు రూ. 1,000 కోట్లు, సాంఘిక భద్రతా విరాళాలు రూ. 800 కోట్లు, వ్యష్టి పన్నులు రూ. 900 కోట్లు, పంచిపెట్టని కంపెనీ లాభాలు రూ. 500 కోట్లు, బదిలీ చెల్లింపులు రూ. 400 కోట్లు. వ్యయార్హ ఆదాయం ఎంత?

1) రూ. 6,600 కోట్లు  2) రూ. 7,200 కోట్లు  3) రూ. 7,600 కోట్లు  4) రూ. 8,100 కోట్లు

**18.** ఒక దేశ ఆర్థిక వ్యవస్థ నియమిత ఆర్థిక వ్యవస్థ అయినప్పుడు ...?

1) ఎగుమతులు శూన్యం, దిగుమతులు సానుకూలం

2) దిగుమతులు శూన్యం, ఎగుమతులు సానుకూలం

3) ఎగుమతులు, దిగుమతులు శూన్యం

4) ఎగుమతులు, దిగుమతులు సానుకూలం

**19.** 2015-16 లో నామమాత్రపు జాతీయ ఆదాయం రూ. 60,00,000 కోట్లు, ధరల సూచీ 150 అయితే, వాస్తవ జాతీయ ఆదాయం ఎంత?

1) రూ. 40,00,000 కోట్లు  2) రూ. 50,00,000 కోట్లు

3) రూ. 75,00,000 కోట్లు  4) రూ. 90,00,000 కోట్లు

**20.** మార్కెట్ ధరల్లో జాతీయ ఆదాయం, కారక ధరల్లో జాతీయ ఆదాయం ఎప్పుడు సమానం?

1) నికర పరోక్ష పన్నులు ధనాత్మకం అయినప్పుడు

2) నికర పరోక్ష పన్నులు రుణాత్మకం అయినప్పుడు

3) నికర పరోక్ష పన్నులు శూన్యం అయినప్పుడు

4) పరోక్ష రాబడి నుంచి సబ్సిడీలను మినహాయించినప్పుడు

**21.** కిందివాటిలో ఏ కార్యకలాపాన్ని స్థూల జాతీయోత్పత్తిని లెక్కించే సందర్భంలో పరిగణనలోకి తీసుకుంటారు?

1) గృహిణులు చేసే ఇంటిపని  2) కార్మికులకు ఇచ్చే బోనస్

3) విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు  4) లాటరీల ద్వారా వచ్చే ఆదాయం

**22.** భారతదేశంలో ప్రాథమిక రంగం సమకూర్చే జాతీయ ఆదాయాన్ని అంచనా వేసే పద్ధతి ఏది?

1) విలువ కూర్పు పద్ధతి  2) ఆదాయాల మదింపు పద్ధతి

3) వ్యయాల మదింపు పద్ధతి  4) పైవేవీ కాదు

www.eenadupratibha.net

**23.** జాతీయ ఆదాయ గణనకు సంబంధించి కిందివాటిలో సరికాని అంశం?

1) రాష్ట్రంలో GSDP ని అంచనా వేసే సంస్థ DES

2) ప్రస్తుతం మన దేశంలో జాతీయ గణనకు ఆధార సంవత్సరం 2011-12

3) జాతీయ ఆదాయ అంచనాల కమిటీ అధ్యక్షులు పి.సి. మహలనోబిస్

4) గనుల తవ్వకం ద్వితీయ రంగానికి చెందుతుంది

**24.** 2015-16 (ఎ.ఇ.) అంచనాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర స్థూల ఆదాయంలో ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాల వాటా వరుసగా ....(శాతం)

1) 16.0, 24.5, 59.5 2) 17.0, 22.5, 60.5 3) 17.5, 22.0, 60.5 4) 18.0, 23.0, 59.0

**25.** 1950-51 తో పోల్చినప్పుడు 2015-16 (ఎ.ఇ.) నాటికి భారతదేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి ఎన్ని రెట్లు పెరిగింది?

1) 4 రెట్లు 2) 4 1/2 రెట్లు 3) 5 రెట్లు 4) 5 1/2 రెట్లు

**26.** భారతదేశంలో 2015-16 (ముందస్తు అంచనాల) ప్రకారం స్థిర మార్కెట్ ధరల వద్ద నమోదైన స్థూల దేశీయ ఉత్పత్తి వృద్ధి రేటు ఎంత?

1) 6.5% 2) 6.9% 3) 7.3% 4) 7.6%

**27.** ఒక దేశం ఆదాయ సమానత్వం సాధించినప్పుడు అంతరించే పేదరికం ఏది?

1) సాపేక్ష పేదరికం 2) నిరపేక్ష పేదరికం 3) పాక్షిక పేదరికం 4) బహుపార్శ్వ పేదరికం

**28.** భారతదేశంలో మెట్ట వ్యవసాయంలో కనిపించే నిరుద్యోగిత ఏది?

1) ప్రచ్ఛన్న నిరుద్యోగిత 2) నిర్మాణాత్మక నిరుద్యోగిత

3) చక్రీయ నిరుద్యోగిత 4) కాలిక నిరుద్యోగిత

**29.** భారతదేశంలో ట్రికిల్ డౌన్ సిద్ధాంతం విఫలమవడంతో, ఏ ప్రణాళిక నుంచి పేదరికంపై ప్రత్యక్ష దాడి ప్రారంభమైంది?

1) 3 2) 4 3) 5 4) 6

**30.** కిందివాటిలో పేదరికానికి కారణం కానిది?

1) జనాభా వృద్ధి 2) మూలధన కొరత 3) ఆర్థిక శక్తి కేంద్రీకరణ 4) ద్రవ్యోల్బణ స్థిరీకరణ

**31.** తెండూల్కర్ కమిటీ 2004-05 నాటికి దేశంలో ఎంత శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారని నిర్ధారించింది?

1) 37.2% 2) 36.2% 3) 29.2% 4) 21.9%

**32.** రంగరాజన్ కమిటీ ప్రకారం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రోజువారీ వినియోగ వ్యయాన్ని ఎన్ని రూపాయలుగా నిర్ణయించారు?

1) 32, 42 2) 32, 47 3) 37, 47 4) 47, 57

**జవాబులు**

**1-2; 2-4; 3-4; 4-3; 5-1; 6-3; 7-2; 8-4; 9-4; 10-1; 11-3; 12-3; 13-4; 14-1; 15-2; 16-1; 17-2; 18-3; 19-1; 20-3; 21-2; 22-1; 23-4; 24-2; 25-3; 26-4; 27-1; 28-4; 29-2; 30-4; 31-1; 32-2**

– బి. నాగరాజు